WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే **నవతరం** మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి   సంపుటి : 12   సంచిక : 281 మంగళవారం 10-2-2026 పేజీలు : 8   వెల : 5-00

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం




116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు

మిగతా 2లో

## 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్

- మాతాశిశు ఆరోగ్యానికి పెద్దపీట
- సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



2లో

# పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

- రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు



హైదరాబాద్,ఫిబ్రవరి 9**నవతరం** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

మిగతా 2లో

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సిఎం భట్టి



ఖమ్మం,ఫిబ్రవరి9**నవతరం**
మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ

మిగతా 2లో

## స్పీకర్ తీరుపై విపక్షాల ఆగ్రహం

అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన
ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ



మిగతా 2లో

## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

అందుకే ఓటుకునోటు ఫైళ్లు దగ్ధం
బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ




మెదక్,ఫిబ్రవరి9**నవతరం**
ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు.

మిగతా 2లో

## పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా


కబ్జాకు గురైన 1600 గజాలు స్వాధీనం




వివరాలు 2లో

## డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

- సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని ఆందోళన
- ఆర్‌బిఐ, బ్యాంకులు, టెలి కమ్యూనికేషన్‌లు ఉమ్మడి కార్యాచరణ చేయాలి



2 లో



## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు

మిగతా 2లో

జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి **నవతరం** నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చే శారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.

అనుచిత వ్యా ఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి

- మిగతా 2లో పేజీలో

నవతరం
నేటితరం కోసం...



# డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తం చేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బ్జడెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది.

## స్పీకర్ తీరుపై విపక్షాల ఆగరహం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగు తోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

(మొదటి పేజి (తరువాయి)



సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తు న్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకా లు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తా రని ఎద్దేవా చేశారు. మరోసారి మోస పోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకో లేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

హైదరాబాద్,ఫిబ్రవరి9

తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి.

ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి పేజి (తరువాయి)

దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళు తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతు న్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడాలి

(మొదటి పేజి (తరువాయి)



ఉన్నతాధికారులు తీసుకునే ప్రజోపయోగ నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అర్ధవంతంగా అందాలంటే అంతా సమష్టిగా పనిచేయాలని సూచించారు. సోమవారం సచివాల యంలో మంత్రులు, శాఖల కార్యదర్శుల సమావే శంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీపడటం లేదు. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేసే ప్రతి రూపాయి విలువైనదే. పెట్టే ఖర్చు, దానివల్ల అందే ప్రయోజనం ప్రజలకు ఉపయోగపడేలా క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలి. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి.

**రూ.వేల కోట్ల పనులను మొదలుపెట్టాం:**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పన మీద దృష్టిపెట్టాం. దీనిలో భాగంగా మొదటి విడత పల్లె పండుగ కార్యక్రమం కింద రూ.2,500 కోట్లు, పల్లె పండుగ 2.0 కింద రూ.5,700 కోట్లు ఖర్చు చేశాం. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాలను మెరుగుపర్చే కార్యక్రమం అడవి తల్లి బాట పథకం కింద రూ.1005 కోట్లను వెచ్చించాం. దీంతోపాటు సాస్కీ నిధులు రూ.2,123 వేల కోట్లతో నియోజక వర్గాల్లో ప్రాధాన్యతను బట్టి పనులు చేస్తున్నాం. మొత్తంగా రూ.11,328 కోట్లతో చేస్తున్న పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.28 వేల కోట్ల పనులకు అనుమతులు లభిస్తే, దానిలో రూ.10 వేల కోట్ల పనులను ప్రారంభించాం. ఇక అటవీ శాఖ పరిధిలో రూ.200 కోట్లతో నగరవనాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇంకా అనేక పనులను పారదర్శకంగా క్రమపద్ధతిలో, ప్రాధాన్యతలను అనసరించి చేస్తున్నాం.

**నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలి:**

అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులతో పనులను క్రమపద్ధతిలో చేస్తున్నాం. మొదలు పెట్టిన పనులను ఓ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి. నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయడం అవసరం. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలు, పనుల పూర్తి విషయంలో క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. కొన్ని ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం అప్పగించిన పనిని నిబద్ధతతో నిజాయతీగా పూర్తి చేయండి. ప్రభుత్వ నిర్ణయాల అమలు, పనులు జరుగుతున్న తీరు విషయంలో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తే కొన్ని లోపాలు కనిపిస్తున్నాయి. దీనిని అధిగమించాలి. ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనుల పూర్తి విషయంలో దిశానిర్దేశం చేయాలి.

# పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

హైదరాబాద్,ఫిబ్రవరి9 హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు. ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు.

కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలం కబ్జాకు గురవుతున్నా, స్థానిక మున్సిపల్ అధికారులు నోరు మెదపకపోవడంపై అరుణోదయ హౌసింగ్ సొసైటీ సభ్యులు , స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో స్థలం కబ్జాకు గురికాదని వారు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ, హైడ్రా జోక్యంతో తమ పార్క్ స్థలం తిరిగి తమకు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్

అమరావతి,ఫిబ్రవరి,ఫిబ్రవరి9 'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మాతాశిశువులకు పౌష్టికాహారం దతోపాటు సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందేలా చూడాలి. సాధారణ ప్రసవాలు పెరిగేలా, సిజేరియన్లు తగ్గేలా చూడాలి. 60 ఏళ్లు దాటితే ఏ పనీ చేయలేమన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి. వివిధ వర్గాలతో అధికారులు మాట్లాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్ర కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి.

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దు తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం



ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు.

# కొత్త' కోట పై జెండా పాతేది ఎవరు?

**● అశ్వారావుపేట మున్సిపల్ కురుక్షేత్రంలో 'హస్తం','కారు'ల పోరు**
**● అభివృద్ధి ఎవరితో సాధ్యం?**
**● చైర్మన్ పీఠాన్ని అధిష్టించేది ఎవరు?**
**● ఓటరు దేవుడా నీ ఓటు నీ మున్సిపాలిటీ భవిష్యత్తు**
**● ప్రలోభాలకు లొంగకండి**
**● అమ్మకు నీ ఓటును - ఆలోచించి ఎన్నుకో నీ ఇంటి నేతను**

ఖమ్మం భద్రాద్రి జిల్లా ప్రతినిధి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పుడు ఎక్కడ చూసినా అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ పీఠం గురించిన చర్చలే. తొలిసారి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన ఈ పట్టణంలో అధికారాన్ని కైవసం చేసుకోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఒకవైపు అధికార పార్టీ అండతో జూపల్లి శశికళ, మరోవైపు బలమైన రాజకీయ నేపథ్యంతో కాసాని పద్మ రంగంలోకి దిగడంతో పోటీ 'నువ్వా-నేనా' అన్నట్లుగా మారింది.

రాజకీయ వ్యూహాలు – వారసత్వ బలాలు
ఈ ఇద్దరు మహిళా అభ్యర్థులు నేరుగా రాజకీయాలకు కొత్తే అయినప్పటికీ, వారి వెనుక ఉన్న 'రాజకీయ చాణక్యం' మాత్రం అనుభవజ్ఞులదే.

**జూపల్లి శశికళ (కాంగ్రెస్ – హస్తం గుర్తు):**
ఈమె భర్త జూపల్లి రమేష్‌కు దాదాపు 4 దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. వార్డు మెంబరుగా పనిచేసిన రమేష్, స్థానిక సమస్యలపై పట్టున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం శశికళకు కలిసొచ్చే అతిపెద్ద అంశం. "అధికార పార్టీ చైర్మన్ ఉంటేనే నిధుల వరద పారుతుంది" అనే నినాదంతో ఆమె ప్రచారం సాగిస్తున్నారు.

**కాసాని పద్మ (బిఆర్ఎస్ – కారు గుర్తు):**
ఈమె వెనుక ఆమె మామ, మాజీ ఎంపీపీగా పనిచేసిన సీనియర్ నేత అండదండలు పుష్కలంగా ఉన్నాయి. పంచాయతీ రాజకీయాల్లో తిరుగులేని విజయం సాధించిన చరిత్ర వారి కుటుంబానికి ఉంది. క్షేత్రస్థాయిలో ఉన్న పాత కేడర్‌ను, పక్కాగా ఓట్ల లెక్కలను వేయడంలో సిద్ధహస్తుడైన ఆమె మామ వ్యూహాలు పద్మకు శ్రీరామరక్షగా మారాయి.

**అభివృద్ధి పట్టం ఎవరికి?**
ఓటర్ల నాడిని విశ్లేషిస్తే రెండు ప్రధాన కోణాలు కనిపిస్తున్నాయి:అధికార బలం,అనుభవంతో కూడిన నాయకత్వం
అధికార బలం: పట్టణ అభివృద్ధికి నిధులు రావాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం అవసరమని కొందరు భావిస్తున్నారు. శశికళ గెలిస్తే ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం అవుతుందని కాంగ్రెస్ శ్రేణులు నమ్మకంగా ఉన్నాయి.
అనుభవంతో కూడిన నాయకత్వం: రాజకీయ ఎత్తుగడలు తెలిసిన కుటుంబం నుంచి వచ్చిన పద్మ, విపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాడగలరని, తన మామకున్న అనుభవంతో మున్సిపాలిటీ పాలనను గాడిలో పెడతారని బిఆర్ఎస్ వర్గాలు వాదిస్తున్నాయి.

**వార్డుల్లో సంచలనం సృష్టిస్తున్న 'నువ్వా-నేనా' పోరు**
మున్సిపాలిటీగా మారిన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో, అశ్వారావుపేట రూపురేఖలను మార్చే సత్తా ఎవరికి ఉందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, రోడ్ల విస్తరణ వంటి సమస్యలపై అభ్యర్థులిద్దరూ వరాల జల్లు కురిపిస్తున్నారు. శశికళ భర్త రమేష్ అనుభవం ఒకవైపు, పద్మ మామ రాజకీయ చాణక్యం మరోవైపు మోహరించడంతో ఈ పోరు కేవలం ఇద్దరు మహిళల మధ్యే కాదు, రెండు రాజకీయ కుటుంబాల ప్రతిష్టగా మారింది.అశ్వారావుపేట మున్సిపల్ పీఠం దక్కించుకోవాలంటే పార్టీ గుర్తు మాత్రమే సరిపోదు. ఇద్దరు మహిళా అభ్యర్థులు తమ వెనుక ఉన్న ఇద్దరు పురుష నేతల మధ్య నుంచి బయటకు వచ్చి , ఓటర్లను ఏ మేరకు ఆకట్టుకుంటారనేదే ఇక్కడ కీలకం. హస్తం అభివృద్ధి మంత్రంతో తన పట్టు నిలుపుకుంటుందా? లేక కారు స్పీడ్ పెంచి పీఠాన్ని కైవసం చేసుకుంటుందా? అనేది వార్డులోని క్రాస్ ఓటింగ్ పై ఆధారపడి ఉంటుంది.
అభివృద్ధి మంత్రంతో హస్తం దూసుకుపోతుందా? లేక రాజకీయ అనుభవంతో కారు వేగం పెంచుతుందా? అశ్వారావుపేట పట్టణ ఓటరు ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది వేచి చూడాలి. గెలుపు గుర్రం ఎవరైనా అది కేవలం ఆ అభ్యర్థి గెలుపు మాత్రమే కాదు,వారి వెనుక ఉన్న రాజకీయ దిగ్గజాల ప్రతిష్టకు నిదర్శనం. తెరపై ఇద్దరు మహిళలు పోటీలో ఉన్నా తెరవెనుక రాజకీయం నడిపిస్తున్నది మాత్రం అశ్వారావుపేట రాజకీయ ఉద్దండులే. ఈ పరోక్ష యుద్ధంలో నెగ్గేది ఎవరు?కేవలం చైర్మన్ అభ్యర్థిని చూసి మాత్రమే కాకుండా,తమ వార్డు కౌన్సిలర్ ఎవరు?వారిద్దరిలో ఎవరికి మద్దతు ఇస్తారు?అనే లెక్కలతో ఓటర్లు సిద్ధంగా












ఉన్నారు.గతంలో చేసిన పనులు,భవిష్యత్తులో చేయబోయే వాగ్దానాల మధ్య తూలతూగుతున్న ఓటర్ ఓటు ఒకవైపు 40 ఏళ్ల రాజకీయ అనుభవం, మరోవైపు విజయాల పరంపర ఉన్న కుటుంబానికా? నాయకురాలు కొత్త వారైనా రాజకీయం మాత్రం అత్యంత పాతది. అశ్వారావుపేట తీర్పు చరిత్రకు మలుపు.మున్సిపల్ పీఠం దక్కించుకోవడం అంటే కేవలం ఒక పదవిని పొందడం కాదు, అశ్వరావుపేటలో తమ పట్టును నిరూపించుకోవడం. జూపల్లి వర్సెస్ కాసాని ఈ రెండు కుటుంబాల మధ్య దశాబ్దాలుగా ఉన్న అంతర్గైన రాజకీయ పోరుకు ఈ ఎన్నికలు ఒక ముగింపునిస్తాయా? లేక కొత్త అధ్యాయాన్ని మొదలుపెడతాయయా? అభ్యర్థుల కొత్తదనం ఓటర్లకు ఆకర్షణగా మారితే,వారి వెనుక ఉన్న నేతల అనుభవం విజయానికి ఊపిరి పోయాలి.

**ఓటరు దేవుళ్లకు నవతరం చిన్న విన్నపం :**
అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారిన తరువాత జరుగుతున్న ఈ తొలి చారిత్రాత్మక ఎన్నికల్లో మన ఓటు కేవలం ఒక గుర్తుకే కాదు మన పట్టణ అభివృద్ధికి మనం వేసే పునాది. అభ్యర్థులు కొత్తవారైనా పాతవారైనా మీ తీర్పు మాత్రం నిష్పక్షపాతంగా ఉంటుంది.
ఎందుకు ఓటెయ్యాలి? మౌలిక సదుపాయాల కోసం రోడ్లు,డ్రైనేజీలు, స్వచ్ఛమైన మంచినీరు, మీ వార్డుకు రావాలంటే సమర్థుడైన నాయకత్వం అవసరం.గౌరవం కోసం మన పట్టణ సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వంలో బలంగా వినిపించే ప్రతినిధిని ఎన్నుకుందాం. వారసత్వమా? అనుభవమా?అది మీ ఇష్టం.కానీ మీ ఓటు మాత్రం అభివృద్ధికి వేయండి.ప్రలోభాలకు లొంగకండి. మద్యం, డబ్బు ఇచ్చేవారు మీ సమస్యలను పరిష్కరించలేరు. మీ ఆత్మసాక్షిని నమ్ముకోండి. అభ్యర్థి గుణగణాలను చూడండి.అభ్యర్థి కొత్త వారైనా వారి వెనుక ఉన్నవారు గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు తెచ్చుకోండి.
అభివృద్ధి నీ ప్రశ్నించండి మీ వార్డులో మార్పు తెచ్చే వారికే పట్టం కట్టండి. తప్పనిసరిగా ఓటు వేయండి.నా ఒక్క ఓటుతో ఏమవుతుంది అని ఇంట్లో కూర్చోకండి. ఆ ఒక్క ఓటే మీ మున్సిపల్ చైర్మన్ ఎవరనేది నిర్ణయిస్తుంది. చైతన్యవంతమైన అశ్వారావుపేట 100% ఓటింగ్ సాధించి,మన అశ్వరావుపేట ను ఆదర్శంగా నిలబెడదాం. ' నోటుకు అమ్మకు నీ ఓటును-ఆలోచించి ఎన్నుకో నీ ఇంటి నేతను'
మీ ఓటు మీ భవిష్యత్తు రేపు పోలింగ్ కేంద్రానికి రండి,అశ్వారావుపేట గెలుపులో భాగస్వాములవ్వండి.

# అభివృద్ధికి నిలువుటద్దం: జజ్జవరపు శ్రీరామ్మూర్తి

**- 22వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీరామూర్తికి పెరుగుతున్న ప్రజాధరణ**
**- సింగరేణిలో ఆయన శ్రమశక్తి అవార్డు గ్రహీత**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవతరం ప్రతినిధి
అశ్వారావుపేట:
మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో అశ్వారావుపేటలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా 22వ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జుజ్జవరపు శ్రీరామూర్తి ప్రచారం అప్రతిహతంగా సాగుతోంది. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. సింగరేణిలో రిటైర్డ్ ఎంప్లాయ్ గా శ్రమశక్తి అవార్డు గెలుచుకొని ప్రజల మనలను పొందిన వ్యక్తి ఆయన.

ప్రజా సేవయే పరమావధిగా..
జుజ్జవరపు శ్రీరామూర్తికి స్థానికంగా మంచి పేరుంది. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందున్నారు. "నాయకుడు అంటే అధికారం చెలాయించేవాడు కాదు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించేవాడు" అనే సిద్ధాంతంతో ఆయన వార్డు ప్రజలకు చేరువయ్యారు.
ఎందుకు శ్రీరామూర్తిని ఎన్నుకోవాలి? ఎన్నికల నేపథ్యంలో గెలిచి ప్రజల బాగోవులను ఆయా వార్డును అభివృద్ధి చేయడమే ధ్యేయం.

స్థానిక సమస్యలపై పట్టు: 22వ వార్డులోని డ్రైనేజీ



వ్యవస్థ, తాగునీటి సౌకర్యం మరియు వీధి దీపాల వంటి మౌలిక వసతులపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది.
అందుబాటులో ఉండే వ్యక్తి: సామాన్య ప్రజలకు ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా స్పందించే గుణం ఆయన సొంతం.
అభివృద్ధి మంత్రం: బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పట్టణ ప్రగతిని వార్డు స్థాయికి తీసుకురావాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యం.
వార్డు అభివృద్ధికి శ్రీరామూర్తి హామీలు:
మెరుగైన మౌలిక సదుపాయాలు: సిమెంట్ రోడ్ల నిర్మాణం మరియు మురికి కాలువల ఆధునీకరణ.

పారిశుధ్యం: వార్డును స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక.
ప్రభుత్వ పథకాలు: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మరియు ఇతర ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటం.
'కారు' గుర్తుపై ఓటు వేసి గెలిపించండి!
"వార్డు ప్రగతికి.. మీ భవిష్యత్తుకి.. కారు గుర్తు మీ ఆయుధం" అంటూ శ్రీరామూర్తి మద్దతుదారులు ప్రచార హోరెత్తిస్తున్నారు. విద్యావంతుడు, సేవా దృక్పథం కలిగిన జుజ్జవరపు శ్రీరామూర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలు నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. అభివృద్ధిని కోరుకునే ప్రతి ఓటరు కారు గుర్తుపై ఓటు వేసి ఆయనను విజేతగా నిలపాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

## జగద్గిరిగుట్టలో హత్యాయత్నం కేసు --- ముగ్గురు అరెస్ట్



జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రూపు తగాదాలకు పాల్పడుతూ, జీడిమెట్ల పరిధికి చెందిన రౌడీషీటర్ ప్రశాంత్ రెడ్డి పై హత్యాయత్నానికి య త్నిం చి, మరికొందరిని చంపుతామని బెదిరించిన ముగ్గురు నిందితులను ఈరోజు జగద్గిరిగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ వెంకటేశం వివరాల ప్రకారం.. నిందితులు తరచూ గొడవలకు పాల్పడుతూ స్థానికంగా భయాందోళనలు సృష్టిస్తున్నట్లు వెల్లడైంది. అరెస్ట్ అయిన వారిలో ఏర్పుల సాయికుమార్ ఏ స్టోనర్ సాయి, వల్లపు సంపత్ కుమార్, మంజాల ఆదిత్య ఉన్నారు.నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగాప్రత్యేకంగా రౌడీషీటర్లపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు.

## పాత కక్షతో యువకుడి హత్య

పటాన్చెరు, నవతరం: మద్యం మత్తులో మొదలైన గొడవ, పాత కక్ష చివరకు ఒక యువకుడి ప్రాణం తీసింది. ఖాజిపల్లి గ్రామం, జీఎంఆర్ కాలనీ ప్రాంతంలో కలకలం రేపిన ఈ హత్య కేసును ఐడీఏ బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఐడిఏ బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఈ నెల 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో శవమై కనిపించాడని తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు
. ఈ కేసు దర్యాప్తు లో అమీన్‌పూర్ డీఐ సత్యనారాయణ, పటాన్‌చెరు డీఐ రాజు, సిబ్బంది సాంకేతిక ఆధారాల సాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించి, శుక్రవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు దిలీప్, మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులని, మద్యం తాగే సమయంలో జరిగిన గొడవ కారణంగా దీపన్ పై దిలీప్ పగ పెంచుకున్నాడని విచారణలో తేలింది.

# ఓటు కోసం నేతల పాట్లు

**ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం**

నిజామాబాద్,ఫిబ్రవరి9
:మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజిగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడు తున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్





ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తు_న్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసే విధంగా వ్యక్తి గతంగా ముఖముఖీగా మాట్లా డిస్తున్నారు. ముగ్గురు, నలుగురు, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ప్రత్యేక వాహనాలు సమకుర్చేందుకు సిద్ధవుతున్నారు. ఒకరిద్దరు ఓటర్లు ఉన్నా వారు కోరితే వాహన సదుపాయం కల్పిస్తామని,

లేదంటే రాకపోకలకు రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు ముందుగానే అందిస్తామని చెబుతున్నారు. ఆలస్యం చేస్తే తమ పోటీదారులు వలస ఓటర్ల నుంచి ఎక్కడ మాట తీసుకుంటారోనని అప్రమత్తమవు తున్నారు. దీంతో ఎవరికివారు ముందుగానే వలస ఓటర్లను సంప్రదించి మాట తీసుకుంటున్నారు. వాహన సదుపాయం కల్పించిన
రవాణా ఖర్చులు అందజేసిన వలస ఓటర్లతో రోజు మాట్లాడే బాధ్యత తమకు సన్నిహితంగా ఉండే వారికి అభ్యర్థులు అప్పగించారు.

# భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

**రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జీఎస్టీ ఇంటెలిజెన్స్**



హైదరాబాద్,ఫిబ్రవరి9: హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్సీ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది.నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ

**రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్**

హైదరాబాద్,ఫిబ్రవరి9: మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్దులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరి రోజు సుడిగాలి పర్యటనలకు నేతలు సిద్ధం అయ్యారు.

## 11న మున్సిపల్ పరిధిలో సెలవు

హైదరాబాద్,ఫిబ్రవరి9:ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఈ నెల 11 నుండి 13 వరకు సెలవులు ప్రకటిస్తూ జారీ చేశారు.

## నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ

ఎన్నికలు పక్కాగా నిర్వహించాలని కలెకట్ర్ ఆదేశం

సిద్దిపేట,ఫిబ్రవరి9మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఈ నెల 10న పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. 11న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి టిఫిన్, భోజనం, స్నాక్స్ వంటివి అందజేయాలని ఆదేశించారు.

పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని స్పష్టం చేశారు. 13 జరిగే కౌంటింగ్ పక్రియలో ఏజంట్లకు పరిమిత పాస్‌లు ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో డ్రై డేలను ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ కే. హైమావతి అన్నారు. నేటి సాయంత్రం 5 గంటల నుంచి 11న పోలింగ్ పక్రియ ముగిసే వరకు, ఓట్ల లెక్కింపు 13న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తి అయ్యే వరకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో డ్రై డే గా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఆయా మున్సిపాలిటీల పరిధిలో మద్యం, రిటైల్ షాప్స్, బారులు, కల్లు దుకాణాలు అన్ని మూసి ఉంచాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మెదక్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు

**అల్లర్లు సృష్టిస్తే నాన్‌బెయిలబుల్ కేసులు: ఎస్పీ**

మెదక్,ఫిబ్రవరి9:మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీ లకు సంబంధించి ఈ నెల 11న జరగనున్న ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గొడవలకు పాల్పడినట్లయితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఇందులో 21 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టినట్లు వివరించారు. 1,206 మంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందస్తు బైండోవర్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టడంతో ఆదివారం వరకు రూ.2,69 లక్షల నగదు, 40 కేసుల్లో సుమారు రూ. 5,23,250 విలువైన 557.44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రూ.3,36,000 విలువగల 336 గ్రాముల డ్రగ్స్, రూ.9,25,250 విలువైన ఫ్రీబీస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎంసీసీ ఉల్లంఘించిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు.

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

**మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా**



ఖమ్మం,ఫిబ్రవరి9:రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమిషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు.

మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్,
రైసమిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

**మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు**

**సిఎం రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు**



మహబూబ్‌నగర్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9
:రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి విపక్షాలు సన్నద్ధం

న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తి చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా (ాఎ దీఅతీశ్రీఱ)పై అవిశ్వాస తీర్మానం (చీశీ ఛశీఅటఱఎవఅఛవ వీశీఱశీఅ) ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు.



# చరిత్ర సృష్టించిన స్కాట్లాండ్

## ఇటలీపై 207 పరుగుల భారీ స్కోర్

టీ20 వరల్డ్?కప్?లో అనూహ్యంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్?లో స్కాట్లాండ్? 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్?లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం. మరి ఆ రికార్డ్ ఏంటంటే? ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్?తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్?ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్ఫాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్?లో 200ం పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్?ఏ (197-3) రికార్డ్?ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్?ఏ 197-3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్?కు ముందు ఇదే టీ20 వరల్డ్?కప్?లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్?గా ఉంది. తాజాగా ఆ రికార్డ్?ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్? 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్?లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హ్యారీ మానేటి (37 పరుగులు), జేజే సమ్స్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు. అయితే 12 ఓవర్లు ముగిసేసరికి ఇటలీ 114-3తో పటిష్ఠంగానే నిలిచింది.కానీ, ఆ తర్వాతే అసలు ఆట మొదలైంది.



# నెట్టింట వైరల్‌గా మారిన డుప్లెసిస్ వీడియో


సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఫాఫ్ డుప్లెసిస్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఓ మ్యాచ్ టాస్ సందర్భంగా అతను చేసిన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. జట్టులోని ఓ ఆటగాడు మ్యాచ్‌కు దూరమయ్యాడని చెప్పిన ఫాఫ్ డుప్లెసిస్.. సదరు ప్లేయర్ తన చెల్లితో పడుకున్నాడని, వారికి మ్యాచ్‌కు ఒక రోజు ముందే పెళ్లయ్యిందని చెప్పాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.అయితే ఈ ఘటన 7 ఏళ్ల క్రితం చోటు చేసుకోగా.. ఆ వీడియో మళ్లీ వైరల్‌గా మారింది. ఈ సంఘటన 2019లో సౌతాఫ్రికాలో జరిగిన 'ఎంజాన్సీ సూపర్ లీగ్' చోటు చేసుకుంది. ఈ టోర్నీలో పార్ల్ రాక్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఫాఫ్ డు ప్లెస్సిస్.. టాస్ సమయంలో తన జట్టులోని మార్పుల గురించి వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. తుది జట్టులో ఏమైనా మార్పులు ఉన్నాయా? అని హోస్ట్ ప్రశ్నించగా.. ఒక మార్పు జరిగిందని, హార్డస్ విల్జోన్ ఆడటం లేదని చెప్పాడు. అతను తన చెల్లితో బెడ్‌పై రెస్ట్ తీసుకుంటున్నాడని, వారికి నిన్ననే పెళ్లి అయ్యిందని చెప్పాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ వీడియోను తాజాగా ప్రముఖ అంపైర్ రిచర్డ్ కెటిల్‌బరో పేరిట ఉన్న ఓ ట్విటర్ అకౌంట్‌లో షేర్ చేశారు. దాంతో వైరల్‌గా మారింది. ఫాఫ్ డుప్లెసిస్ చాలా ఓపెన్‌గా మాట్లాడాడని, అదే ఓ భారత ఆటగాడు ఇలా మాట్లాడి ఉంటే అతని కెరీర్ క్లోజ్ అయ్యేదని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ అయిన హార్డస్ విల్జోన్.. ఫాఫ్ డుప్లెసిస్ సొంత సోదరి అయిన రెమీ రీనో ను వివాహం చేసుకున్నాడు. సౌతాఫ్రికా రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన హార్డస్ విల్జోన్.. ఆ జట్టు తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు.

# బ్రెట్ లీ తొలి హ్యాట్రిక్ వెరీ వెరీ స్పెషల్



పొట్టి ప్రపంచ కప్ 2026 ఇదివరకే మొదలైంది. తొలి రెండు రోజుల్లోనే హ్యాట్రిక్ వికెట్ ఫీట్ సైతం నమోదైంది. ఈసారి టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. 5 జట్లను ఓ గ్రూపుగా, మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశలో, ప్రతి గ్రూప్ నుండి 2 టీమ్స్ సూపర్-8కి చేరుకుంటాయి. ఆ తర్వాత నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ఫార్మాట్ బౌలర్లకు చాలా కష్టమైనది. బ్యాటర్లకు కలిసొచ్చే ఫార్మాట్ అని చెబుతుంటారు. కానీ ఈ పొట్టి పార్మాట్ వరల్డ్ కప్‌లోనూ అద్భుతాలు చేసి చూపించారు.

టీ20 ప్రపంచ కప్‌లో కొంతమంది బౌలర్లు హ్యాట్రిక్ వికెట్ ఫీట్ సాధించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, టీ20 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ 8 మంది బౌలర్లు హ్యాట్రిక్ సాధించారు. ఇటీవల వెస్టిండీస్ కు చెందిన పేసర్ రొమారియో షెఫర్డ్ సైతం హ్యాట్రిక్ ఫీట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన మొదటి బౌలర్ బ్రెట్ లీ. ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ బౌలర్ బ్రెట్ లీ 2007లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. బ్రెట్ లీ తర్వాత, టీ20 ప్రపంచ కప్‌లో 14 సంవత్సరాల తర్వాత ఐర్లాండ్ ఆటగాడు కర్టిస్ క్యాంఫర్ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. క్యాంఫర్ 2021 టీ20 ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు సాధించాడు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో హ్యాట్రిక్ సాధించిన రెండవ బౌలర్‌గా కర్టిస్ క్యాంఫర్ నిలిచాడు. శ్రీలంక ఆల్ రౌండర్ వనిందు హసరంగా 2021 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించాడు. హసరంగా ఈ ఫీట్‌ను దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో సాధించాడు. ఇది పొట్టి ప్రపంచ కప్ చరిత్రలో మూడవ హ్యాట్రిక్. అదే ఏడాది ప్రపంచ కప్ లో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా కూడా హ్యాట్రిక్ సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ పేసర్ రబాడ ఈ ఫీట్



సాధించాడు. ప్రపంచ కప్‌లో ఇది నాల్గవ హ్యాట్రిక్ వికెట్ ఫీట్. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కి చెందిన కార్తీక్ మయప్పన్ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించిన ఐదవ బౌలర్. మయప్పన్ ప్రపంచ కప్ 2022లో ఈ ఫీట్‌ను సాధించాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ సాధించి చరిత్ర సృష్టించాడు. 2022లో ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోష్ లిటిల్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టాడు.

# కోలుకుంటున్న బుమ్రా, అభిషేక్ శర్మ

టీ20 వరల్డ్ కప్ 2026ను టీమిండియా విజయంతో ప్రారంభించింది. అయితే అతికష్టమ్మీద తొలి మ్యాచులో అమెరికాపై భారత జట్టు 29 పరుగుల తేడాతో నెగ్గిందని తెలిసిందే. అయితే నమీబియాతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఓ సవాల్ ఎదురైంది. తరువాత మ్యాచ్‌లో గత మ్యాచ్ స్టార్ కు అవకాశం దక్కపోవచ్చు. మహమ్మద్ సిరాజ్ తరువాత మ్యాచ్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆరోగ్యం కూడా బాగాలేదని, మరోవైపు జస్ప్రీత్ బుమ్రా కూడా అనారోగ్యం కారణంగానే తొలి మ్యాచ్ ఆడలేదని తెలిసిందే. భారత క్రికెట్ జట్టు లో వరుస విజయాలు సాధిస్తున్న జట్టుగా నిలిచింది. గత వరల్డ్ కప్ లో ఒక్క ఓటమి కూడా లేకుండా రోహిత్ శర్మ జట్టుకు ట్రోఫీని అందించాడు. ఈ వరల్డ్ కప్ తొలి మ్యాచులో భారత బ్యాటర్లు అమెరికా బౌలర్లను ఎదుర్కోలేక ఇబ్బంది పడ్డారు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మినహాయిస్తే, మరే ఇతర బ్యాటర్ అంతగా రాణించలేదు. అభిషేక్ శర్మ, శివమ్ దూబే గోల్డెన్ డక్ కాగా, అభిషేక్ ఆ తర్వాత ఫీల్డింగ్ చేయడానికి కూడా ఫీల్డ్ లోకి దిగలేదు. అభిషేక్ ఇంకా పూర్తిగా కోలుకోలేదని అతడికి కడుపునొప్పి, అస్వస్థత అని సూర్యకుమార్ ధృవీకరించాడు.

వాతావరణం కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు జ్వరంతో బాధ పడుతున్నాడు. మరోవైపు అభిషేక్ పరిస్థితి దాదాపు అంతేనని సూర్యకుమార్ చెప్పాడు. అయితే, అభిషేక్‌కు కడుపు నొప్పి ఉందని, నెక్ట్స్ మ్యాచ్ నమీబియాతో బరిలోకి దిగుతాడని సిరాజ్ తెలిపాడు. అంతా బాగానే ఉంది, కడుపు నొప్పి, స్వల్ప అస్వస్థత కారణంగా ఫీల్డింగ్ చేయడానికి రాలేదని తెలిపాడు. నమీబియాతో జరిగే మ్యాచ్‌లో సిరాజ్ జట్టు నుంచి బయటకు వెళ్లనున్నాడు.

వాషింగ్టన్ సుందర్ ఢిల్లీలో టీమిండియాతో చేరతాడని సూర్యకుమార్ తెలిపాడు. భారత్ తమ నెక్ట్స్ మ్యాచ్ గురువారం, ఫిబ్రవరి 12న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆడనుంది. జస్ప్రీత్ బుమ్రా కోలుకుని తిరిగి జట్టుతో చేరే అవకాశం ఉంది.



# ఒమన్‌పై జింబాబ్వే విజయం





టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా సోమవారం జరిగిన జింబాబ్వే-- ఒమన్ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుత ప్రదర్శనతో ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో కట్టుదిట్టమైన ప్రదర్శన, బ్యాటింగ్‌లో ధాటైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి కీలక పాయింట్లు దక్కించుకుంది. టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో ఒమన్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ప్రారంభం నుంచే జింబాబ్వే బౌలర్లు ఒత్తిడి పెంచడంతో ఒమన్ బ్యాటింగ్ పూర్తిగా కుదేలైంది. పవర్‌ప్లేలోనే వికెట్లు వరుసగా పడిపోవడంతో స్కోరు బోర్డు నెమ్మదించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేక సింగిల్ డిజిట్ స్కోర్లకే వెనుదిరగడంతో జట్టు కష్టాల్లో పడింది.అమీర్ ఖలీమ్ (5), జతీందర్ సింగ్ (5), హమ్మద్ మీర్జా (0), కరణ్ సోనావాలే (0), వసీమ్ అలీ (3) వరుసగా ఔటవడంతో ఒమన్ 30 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వినాయక్ శుక్లా మాత్రం ఓ వైపు నిలబడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అతడు 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సుఫ్యాన్ మెహమూద్ 25 పరుగులు, నదీమ్ ఖాన్ 20 పరుగులు చేయడంతో కొంతమేర స్కోరు పెరిగింది. వినాయక్ శుక్లా-- సుఫ్యాన్ మెహమూద్ జంట ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో ఒమన్ జట్టు 19.5 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది.జింబాబ్వే బౌలింగ్ విభాగంలో రిచర్డ్ నగరవ, బ్లెస్సింగ్ ముజరబానీ, బ్రాడ్ ఎవాన్స్ అద్భుతంగా బౌలింగ్ చేసి తలో మూడు వికెట్లు పడగొట్టారు. సికందర్ రజా ఒక వికెట్ సాధించాడు.

కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ఒమన్ బ్యాటర్లను పూర్తిగా అదుపులో ఉంచారు. 104 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు వేగంగా పరుగులు రాబట్టి ఒమన్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చారు. తక్కువ లక్ష్యం కావడంతో ఎలాంటి రిస్క్ లేకుండా ప్లాన్ ప్రకారం బ్యాటింగ్ చేశారు.బ్రియాన్ బెన్నెట్ చక్కటి టైమింగ్‌తో షాట్లు ఆడుతూ స్కోరు వేగాన్ని పెంచాడు. అతడు 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మరోవైపు బ్రెండన్ టేలర్ 31 పరుగులతో మంచి సహకారం అందించాడు. మధ్యలో రెండు వికెట్లు కోల్పోయినా మ్యాచ్‌పై ఎక్కడా ఒత్తిడి కనిపించలేదు. కేవలం 13.3 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి జింబాబ్వే విజయం సాధించింది. వేగవంతమైన ఛేజ్‌తో నెట్ రన్ రేట్ కూడా మెరుగుపరుచుకుంది.మొత్తంగా ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటింది. బౌలర్లు

సంపాదకీయం

# తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్న రగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై వివక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ వివక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు.

అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ది ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు.

అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృథా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయినీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి.

ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

# బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్

**కాంగ్రెస్ హామీలపైనే నేతల విమర్శలు**

**సుడిగాలి పర్యటనలతో ప్రచారం ముగింపు**

హైదరాబాద్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9 బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటిఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్‌లో మునిగిపోయారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు. మరోవైపు హరీశ్‌రావు వారం రోజులుగా అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలా బాద్ జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటి ంచారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని ఆరోపణాస్త్రాలు సంధించ ారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు విడమరిచి చెప్పారు. ఆదివారం పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు సం గారెడ్డి జిల్లాలో ఆదివారం ఒకేరోజూ 15 కార్న ర్ మీటింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్దసంఖ్యలో జనం కదిలివచ్చారు. వారి ప్రసంగాలను ఆసక్తిగా వినడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలపై



విసిరిన పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో ప్రతిస్పం దనలు మార్మోగాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి దుర్భాషలాడుడిన తీరుపై ప్రజలు పిడికి÷-లలెత్తి ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్తామని హెచ్చరిం చారు. కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ పార్టీ ఇన్‌చార్జిల ప్రచారజోరుతో అభ్యర్థులు సంతోషంగా ఉన్నారు

. విజయం సాధిస్తామని ధీమా కనబరుస్తున్నారు. క్యాడర్‌లో సైతం ఉత్సా హం తొణికిసలాడుతున్నది. పార్టీ అభ్యర్థుల విజయానికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు.

# రాష్ట్ర ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

కేంద్ర నిధులపై ఒత్తిడి పెంచాలి

బలవంతపు భూ సేకరణలు సరికాదు

సిపిఎం నేతల డిమాండ్

విజయవాడ,ఫిబ్రవరి9: రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్రం నుండి ఎంత వరకు సాధించారో చెప్పాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిధుల మాట పక్కనబెట్టి రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులే రావడంలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అంటున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో రూ. 40,807.28 కోట్లు రావలసి వుండగా, డిసెంబరు వరకు వచ్చింది రూ. 28,846.67 కోట్లు అని, ఇందులో రావలసిన నిధుల్లో 30 శాతం రాలేదని ఆ ఆర్టీ నేతల వి. రాంభూపాల్ అభిప్రాయపడ్డారు. అలాగే గ్రాంట్ల రూపంలో రావలసిన రూ. 32,284.40 కోట్లలో కేవలం రూ. 8,771.67 కోట్లు అంటే 27.17 శాతం మాత్రమే వచ్చాయన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులు పూర్తిగా రాకపోవడం, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ, సేవారంగాల్లో ఆశించిన అభివృద్ధి సాధించలేకపోవ డంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతోంది. 2025-26 సంవత్సరానికి రూ. 33,185.97 కోట్ల లోటు వుంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా, 2025 డిసెంబర్ నాటికే రూ. 60,480.55 కోట్ల లోటుకు చేరింది. ఈ సంవత్సరం మూడున్నర లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో రాష్ట్రానికి సుమారు నాలుగున్నర వేల కోట్లు తగ్గిపోతాయి. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ రాష్ట్రాలకు ఇస్తున్న గ్రాంట్లను రద్దు చేసింది. దీనివల్ల రాష్ట్రానికి మరో రూ. 15 వేల కోట్లు తగ్గిపోతాయని అంచనా ఉందన్నారు. అదనపు నిధులు రాబట్టలేకపోగా, వస్తున్న వాటికే కోతలు పెడుతున్న కేంద్ర

బిజెపిని నిలదీయకుండా ఏం చేస్తున్నారని అన్నారు. పారిశ్రామికవేత్తల కోసం కూటమి ప్రభుత్వం లక్షల ఎకరాల భూమిని కేటాయిస్తుంది. లక్షల కోట్ల పెట్టుబడులతో వేల పరిశ్రమలు కోట్ల ఉద్యోగాలు అంటూ పాలకులు ప్రచార హోరెత్తిస్తున్నారు. ఇదే తరహా ప్రచారాన్ని గత ప్రభుత్వం కూడా చేసింది. కంపెనీలకు అతి చౌకగా భూములు అప్పగించడానికి ప్రభుత్వం తహతహ లాడుతున్నది. తొంభై తొమ్మిది పైసలకే ఎకరం ఇవ్వడంపై మంత్రి లోకేష్‌ను విలేకరి ప్రశ్నిస్తే ఉచితంగా కూడా ఇస్తాం, తప్పేంటని గద్దించడం ఈ ప్రభుత్వ స్వభావాన్ని స్పష్టం చేసిందన్నారు. బలవంతపు భూ సేకరణను అనేక ప్రాంతాల్లో ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచిపెట్టాలని చూస్తున్నది. ఉద్యమకారుల మీద పి.డి యాక్ట్‌ను కూడా ప్రయోగిస్తున్నది. ఇంత చేసినా పరిశ్రమలు వస్తాయో లేదో అనే సందిగ్ధం పాలకులను వెంటాడుతోందన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో పది శాతం కూడా అమలులోకి రాలేదు. ప్రజల కొనుగోలుశక్తి పెరగకుండా పెట్టుబడులు రావు, అలాంటి దిశగా ప్రభుత్వ విధానాలు అమలు చేయకుండా దానికి విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాతం చర్యలు అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గడువులు మారుతున్నాయే తప్ప పూర్తి చేసే పరిస్థితి కనిపించడంలేదు. మొదట్లో పునరావాసం సమస్యను పెద్దగా పట్టించుకోని ప్రభుత్వాలు ప్రజాఉద్యమ ఒత్తిడి మేరకు కొన్ని చర్యలు చేపట్టాల్సి వచ్చింది. ఈ సంవత్సరం కేంద్ర బ్జడెట్‌లో కేటాయించిన నిధులను బట్టి మరో పది సంవత్సరాలు గడిచినా పోలవరం పూర్తి అయ్యే అవకాశం లేదు.

కూటమి అధికారంలోకి వచ్చిన మొదట్లో బనకచర్ల ప్రాజెక్టు గురించి చాలా హడావుడి చేశారు. ఇప్పుడు దాని ప్రస్తావనే లేకుండా పోయింది. సుమారు వెయ్యి కోట్లు ఖర్చు చేసిన రాయలసీమ ఎత్తిపోతల పథకం కొనసాగుతుందో లేదో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. వెలిగొండతో పాటు అనేక ప్రాజెక్టులు ఏళ్లు గడిచినా పూర్తి కావడంలేదు.

వీటి కోసం ఉమ్మడిగా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి నిధులు సాధించడానికి కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన అన్నారు.

**తిరుమల లడ్డూ కౌంటర్లలో**

## ఆన్‌లైన్ పేమెంట్

**క్యూఆర్ కోడ్‌తో విక్రయానికి యోచన**

తిరుమల,ఫిబ్రవరి 9: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు సులభంగా లడ్డూలు పొందేలా టీటీడీ ఆలోచనలు చేస్తోంది. లడ్డూ విక్రయ కేంద్రంలోని ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్‌కు అవకాశం కల్పించనుంది. దీంతో చిల్లర కోసం వెతుక్కునే పనిలేకుండా పోనుంది. అలాగే ఆన్‌లౌన్ పేమెంట్‌తో నగదు లెక్కింపు సమసయా తీరనుందని అంటున్నారు. ఏటా లడ్డూల విక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. కౌంటర్ వద్ద భక్తులు నగదు చెల్లించి లడ్డూలు పొందుతున్నారు. శ్రీవారి ఆల యం వెనుకభాగంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో గతేడాది కియోస్క్ యంత్రాలను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల యూపీఐ పేమెంట్లు చేసే వారి సంఖ్య పెరిగిన క్రమంలో ఈ నూతన యంత్రాలను అందుబాటులో ఉంచింది. కావాల్సిన లడ్డూల సంఖ్య ఎంపిక చేసి యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే వచ్చే రశీదు ఆధారంగా కౌంటర్‌లో లడ్డూలు పొందవచ్చు. అయితే, ఈ యంత్రాల వద్ద ఇటీవల రద్దీ అధికం కావడం, యంత్రాల్లో సాంకేతిక ఇబ్బందులు, మళ్లీ లడ్డూల కోసం కౌంటర్ క్యూలైన్లలో నిలబడడం తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ల వద్దే పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. తద్వారా అదనంగా కియోస్క్ యంత్రాల ముందు నిలబడే అవసరం ఉండదని, నేరుగా కౌంటర్‌లోనే లడ్డూలు పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

**మహిళతో సంబంధంపై ఆర్జెడి నేత తేజ్‌ప్రతాప్**

పాట్నా,ఫిబ్రవరి 9 అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని తెలిపారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు.

అయితే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అది అప్పట్లో వైరల్‌గా మారింది. దీనిపై తేజ్‌ప్రతాప్ స్పందిస్తూ.. ఎవరో తన సోషల్ మీడియా ఖాతాను హ్యాక్ చేశారని అన్నారు. ఆ పోస్టులోని ఫొటో సైతం ఎడిట్ చేసినదేనని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పుడు




వారికి కుమార్తె పుట్టినట్లు వార్తలు రావడం గమనార్హం.



## లాభాల్లో దేశీయ సూచీలు..

అమెరికాతో ట్రేడ్ డీల్ అమలులో వేగంగా అడుగులు పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు మించి లాభాలను ఆర్జించడం బ్యాంకింగ్ సెక్టార్‌లో జోష్ నింపింది.
లాభాల్లో దేశీయ సూచీలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..అమెరికాతో ట్రేడ్ డీల్ అమలులో వేగంగా అడుగులు పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు మించి లాభాలను ఆర్జించడం బ్యాంకింగ్ సెక్టార్‌లో జోష్ నింపింది. అలాగే మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో పెట్టుబడిదారులు ఆసక్తిచూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి
మునగాకు సూప్ ఎలా చేయాలో తెలుసా?
కొంపముంచిన రీల్స్ పిచ్చి.. మూతి కాలిపోయిందిగా..
పట్టాలు తప్పిన చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలు
హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. ఉమెన్ హాస్టల్లో చెలరేగిన మంట
కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట
టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు.. పయ్యావుల షాకింగ్ కామెంట్స్మీరు నిశితంగా పరిశీలించగలరా.. ఈ ఫొటోల్లోని మూడు తేడాలను 59 ౹అడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి.. వెలుగులోకి సంచలన3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనుకుంటే..నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి..
హనీమూన్ మర్డర్ 2.0.. ప్రియుడితో కలిసి భర్త హత్య..ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం.. రాజ్యసభలో హోరాహోరీ..

# మరోసారి పెరిగిన బంగారం, వెండి ధరలు

గత మూడు, నాలుగు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు సోమవారం మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. భారీ పెరుగుదల నమోదు చేశాయి. బంగారం గ్రాముకు రూ.200కు పైగా పెరిగింది. వెండి కిలోకు రూ.15 వేలు పెరిగింది
మునగాకు సూప్ ఎలా చేయాలో తెలుసా?
కొంపముంచిన రీల్స్ పిచ్చి.. మూతి కాలిపోయిందిగా..
పట్టాలు తప్పిన చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలు
హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. ఉమెన్ హాస్టల్లో చెలరేగిన మంట
కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట
టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు.. పయ్యావుల షాకింగ్ కామెంట్స మీరు నిశితంగా పరిశీలించగలరా..
ఈ ఫొటోల్లోని మూడు తేడాలను 59 అడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి.. వెలుగులోకి సంచలన 3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనుకుంటే..
నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి.. సుప హనీమూన్ మర్డర్ 2.0.. ప్రియుడితో కలిసి భర్త హత్య..



ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం..
రాజ్యసభలో హోరాహోరీ..
గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్
మునగాకు సూప్ ఎలా చేయాలో తెలుసా?
కొంపముంచిన రీల్స్ పిచ్చి.. మూతి కాలిపోయిందిగా..
పట్టాలు తప్పిన చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలు
హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. ఉమెన్ హాస్టల్లో చెలరేగిన మంట
కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట
టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు..
పయ్యావుల షాకింగ్ కామెంట్స మీరు నిశితంగా పరిశీలించగలరా..
ఈ ఫొటోల్లోని మూడు తేడాలను 59 అడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి.. వెలుగులోకి సంచలన 3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనుకుంటే..
నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి.. సుప హనీమూన్ మర్డర్ 2.0.. ప్రియుడితో కలిసి భర్త హత్య..
ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం..
రాజ్యసభలో హోరాహోరీ..గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్
ఈ రోజు (ఫిబ్రవరి 9న) ఉదయం 10:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,58,840కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 2,240 రూపాయలు పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,600కి చేరింది (౧ాఆజవ స్రశీశ్రీం తీఫ్వం). నిన్నటి ధరతో పోల్చుకుంటే 2,050 రూపాయలు పెరిగింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,58,990కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,45,750కి చేరుకుంది.ఇక, వెండి కూడా భారీ పెరుగుదల నమోదు చేసింది. మళ్లీ రూ.3 లక్షల మార్క్‌కు చేరుకుంది.



## తమిళనాడులో టీఎంపీవీ కొత్త తయారీ కేంద్రం ప్రారంభం..!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ (౧వీూ౧) లిమిటెడ్ తమిళనాడు (ఖుఎఅశ్రీ చీఖు౧ఎబ) లో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. రాణిపేట (ఖుఅఆజూవ్) జిల్లాలోని పాణపక్కంలో ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్‌ను సోమవారం తెరిచారు. కార్యక్రమంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ పాల్గొన్నారు. రాబోయే 5-7 ఏళ్లలో ఈ ప్లాంట్ ద్వారా 2.5 లక్షల వాహనాల ఉత్పత్తి సామర్థ్యాన్ని అందుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ ప్లాంటుపై రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు టాటా మోటార్స్ తెలిపింది.టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్‌తోపాటు,
దాని అనుబంధ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్ కు చెందిన కార్లనూ ఇక్కడే తయారుచేస్తారు. దశలవారీగా ఉత్పత్తి కార్యకలాపాలను పెంచనున్నారు.

## విటమిన్ లేదా మినరల్ ట్యాబ్లెట్లను వాడుతున్నారా..?



సాధారణంగా మనం అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యుడిని సంప్రదించి వారు సూచించిన ప్రకారం మందులను, సప్లిమెంట్స్ ను వాడుతూ ఉంటాం. కానీ నేటి కాలంలో చాలా మంది ప్రజలు ఎటువంటి సూచనలు, ప్రిస్క్రిప్షన్ వంటివి లేకుండానే మందులను తీసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల మనకు అనేక దుష్ప్రభావాలు కలిగే అవకాశం కూడా ఉంది. మనకు మనమే రోగాన్ని నిర్ధారణ చేసుకుని మందులు వేసుకోవడం వల్ల మందుల మోతాదు పెరిగిపోవడమే కాకుండా అవి ఇతర మందులతో కలిసి అనారోగ్యానికి దారి తీసే అవకాశం ఉంది. కనుక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు మందులు వాడే ముందు వాటి మోతాదును, ప్రభావాలను తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం.
వీటిని రోజూ తీసుకోవాలి..
అనారోగ్యాన్ని తగ్గించడంలో మందులను తీసుకునే మోతాదు, సమయం ప్రభావం ఎంతో ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. భోజనం తరువాత తీసుకోవడం వల్ల కొన్ని మందుల శోషణ పెరుగుతుంది. అలాగే కొన్ని మందులను మనం క్రమం తప్పకుండా రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి మందులను తగిన సమయంలోనే తీసుకోవాల్సి ఉంటుందని ఇవన్నీ తెలియకుండా మనం మందులను తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తగ్గకపోగా కొత్త అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొందరు విటమిన్లకు సంబంధించిన సప్లిమెంట్స్ ను తీసుకుంటూ ఉంటారు. అయితే కొన్ని నీటిలో కరిగే, కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ సి తో పాటు బి విటమిన్లు నీటిలో కరిగే విటమిన్లు. కనుక ఇవి మూత్రం ద్వారా రోజూ విసర్జించబడతాయి. కనుక నీటిలో కరిగే విటమిన్లను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.
ఏ సమయంలో అయినా సరే..
కానీ..?చాలా వరకు విటమిన్లను రోజులో ఏ సమయంలోనైనా, ఆహారంతో లేదా ఆహారం లేకుండా తీసుకోవచ్చు. అయితే ఆస్కార్బిక్ ఆమ్లాన్ని ఆహారంతో తీసుకోవడం వల్ల గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా చాలా మంది ఐరన్ సప్లిమెంట్స్ ను తీసుకుంటూ ఉంటారు. ఖాళీ కడుపుతో ఐరన్ సప్లిమెంట్స్ ను తీసుకోవచ్చు. అయితే ఇది కొందరిలో కడుపు నొప్పిని కలిగిస్తుంది.

# పురుషుల్లో అసలు జుట్టు ఎందుకు రాలుతుంది..?

## దీని వెనుక ఉన్న కారణాలు ఏమిటి..?




నేటి కాలంలోపురుషులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాళ్లల్లో జుట్టు రాలడం కూడా ఒకటి. ముఖ్యంగా యువత ఈ సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారు. జుట్టు రాలడం మొదట్లో చిన్న విషయంగా కనిపించినా దీర్ఘకాలం పాటు జుట్టు రాలడం ఇలాగే కొనసాగితే బట్టతల రావడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతుంది. కనుక జుట్టు రాలడం మొదలవ్వగానే ముందుగా మనం జుట్టు రాలడానికి గల కారణాలను తెలుసుకోవాలి. తద్వారా మనం జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. మన జీవనశైలితో పాటు జన్యుసరమైన కారణాల వల్ల కూడా జుట్టు రాలుతుందని వైద్యులు సూచిస్తున్నారు. జుట్టు రాలడానికి గల ముఖ్యమైన కారణాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**ఒత్తిడి, పోషకాహార లోపం..**


జన్యుసరంగా కూడా కొందరిలో జుట్టు రాలుతుంది. జన్యుపరంగా బట్టతల కలిగిన ఉన్నవారు ఫోలికల్స్ డిహెచ్‌కి సున్నితంగా, జుట్టు పలుచగా కలిగి ఉంటారు. ఈ సున్నితత్వం ప్రతి చక్రంలో జుట్టు పెరుగుదలను అడ్డుకుంటుంది. జన్యుపరంగా మార్పు సాధ్యం కాదు కాబట్టి ముందుగా జాగ్రత్త తీసుకోవడం వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దీని వల్ల కొన్ని రోజులకు జుట్టు రాలడం మొదలవుతుంది. చాలా మంది ఒత్తిడి వల్ల కూడా జుట్టు రాలుతుందని భావించరు. కానీ ఒత్తిడి నిర్వహణ జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల కూడా జుట్టు రాలుతుంది. ప్రోటీన్, ఐరన్, జింక్ వంటి పోషకాలు జుట్టు పెరుగుదలకు చాలా అవసరం. కానీ చాలా మంది పురుషులు సమయానికి భోజనం చేయక, బరువు తగ్గాలని సరైన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం లేదు. దీంతో పోషకాలు సరిగ్గా అందక జుట్టు రాలిపోతుంది. కనుక పోషకాలు కలిగిన సరైన ఆహారాన్ని సమయానికి తీసుకోవడం చాలా అవసరం.

**హార్మోన్ల అసమతుల్యత..**

హార్మోన్ల అసమతుల్యత కారణంగా కూడా జుట్టు రాలుతుంది. టెస్టోస్టిరాన్, థైరాయిడ్ హార్మోన్ల అసమతుల్యత వల్ల జుట్టు రాలడం జరుగుతుంది. కనుక హార్మోన్లు సమతుల్యంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా అవసరం. కొందరు జుట్టుకు కఠినమైన షాంపూలను, జుట్టు ఉత్పత్తులను వాడతారు. ఇవి జుట్టు సహజ నూనెలను తొలగిస్తాయి. జుట్టు కుదుళ్లు బలహీనపడి క్రమంగా జుట్టు ఊడిపోతుంది. కనుక జుట్టుకు హాని కలిగించని మృదువైన ఉత్పత్తులను ఉపయోగించాలి. జుట్టును స్టైల్ చేసుకోవడానికి కొందరు బ్లో డ్రైయింగ్ ను ఉపయోగిస్తారు. ఇది జుట్టుకుతీవ్ర ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కదిలించడంతో పాటు జుట్టు విరిగిపోయేలా చేస్తుంది. కనుక జుట్టును తేలికగా స్టైల్ చేసుకోవడం మంచిది. అలాగే తలచర్మం ఆరోగ్యంగా, శుభ్రంగా ఉంచుకోవడం కూడా చాలా అవసరం. అపరిశుభ్రంగా ఉండే తలచర్మం జుట్టు పెరుగుదలను అడ్డుకుంటుంది. కనుక తలచర్మం శుభ్రంగా ఉంచుకోవడం కూడా చాలా అవసరం. ధూమపానం, మద్యపానం వల్ల కూడా జుట్టు రాలుతుంది. ఇవి శరీరానికి శక్తి తగ్గేలా చేస్తాయి. దీంతో పోషకాలు సరిగ్గా అందక జుట్టు రాలుతుంది. కనుక ఈ రెండింటికి దూరంగా ఉండడం చాలా అవసరం. ఇలా అనేక కారణాల వల్ల జుట్టు రాలుతుందని జుట్టు రాలడానికి గల కారణాలను ముందుగానే తెలుసుకోవడం వల్ల జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.




# 14న పెద్ది సెకండ్ సింగిల్ విడుదల




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' పై ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' మ్యూజిక్ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుని ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు అందరి దృష్టి సినిమా నుంచి రాబోతున్న సెకండ్ సింగిల్ పై పడింది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత ప్రత్యేక ఆకర్షణగా మారింది. తాజా సమాచారం ప్రకారం, రెండో పాట ఒక పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్ గా ఉండనుందని తెలుస్తోంది. రామ్ చరణ్ పాత్రను గ్రాండ్‌గా ఎలివేట్ చేసే ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అదిరిపోయే స్టెప్పులు డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్‌లో చరణ్ మాస్ ఎనర్జీ, స్టైల్ అభిమానులను అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సాంగ్ ఖచ్చితంగా ఒక బ్లాస్ట్ లా ఉంటుంది' అంటూ అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. వాస్తవానికి ఈ పాటను డిసెంబర్ చివర్లో విడుదల చేయాలనుకున్నప్పటికీ, పలు కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన ఈ వారంలో వెలువడే అవకాశముందని సినీ వర్గాలు సూచిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అదేవిధంగా కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, యాక్షన్, సంగీతం మేళవింపుతో ఉండబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30 న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సాంగ్‌తోనే సినిమాపై భారీ హైప్ ఏర్పడగా, రాబోయే సెకండ్ సింగిల్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 11న నెట్‌ఫ్లిక్స్‌లో అనగనగా ఒకరాజు




నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు'.. సంక్రాంతి కానుకగా.. జనవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయంతో పాటు కలెక్షన్స్ కూడా సాధించింది. ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. ఫిబ్రవరి 11నుండి ఈ సినిమా అందుబాటులోకి రానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. 'రాజుగారి పెళ్లంటే ఏడు తరాలు అటు ఇటు గుర్తుండిపోవాలి' అని స్పెషల్ పోస్టర్ షేర్ చేశారు.

# తెలుగు రాకున్నా మేనేజ్ చేస్తున్నా

వారిణాసి హీరోయిన్ ప్రియాంక రాజమౌళి-మహేష్ బాబుల క్రేజీ కాంబోలో వస్తున్న 'వారణాసి' సినిమా ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. సుమారు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్‌లో ప్రియాంక చోప్రా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మహేష్ బాబు 'రుద్ర'గా కనిపిస్తుండగా, విలన్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. అయితే ఈ మూవీ గురించి ఎలాంటి చిన్న వార్త వచ్చిన కూడా నిమిషంలో వైరల్ అవుతుంది. ఇందులో భాగంగా తాజాగా అంతర్జాతీయ మీడియాతో మాట్లాడిన ప్రియాంక, ఈ సినిమాలో నటించడం తన కెరీర్‌లోనే ఒక విభిన్నమైన అనుభవమని పేర్కొన్నారు. ముఖ్యంగా.. తెలుగు భాష రాకపోవడం తనను ఇబ్బంది పెట్టినప్పటికీ, రాజమౌళి సహకారం తో దాన్ని అధిగమిస్తున్నట్లు తెలిపారు. ప్రియాంక చోప్రా మాట్లాడుతూ.. 'వారణాసి సినిమాలో నటించడం నాకు ఒక పెద్ద ఛాలెంజ్‌గా మారింది. నిజం చెప్పాలి అంటే నాకు తెలుగు అస్సలు రాదు, అర్థం కూడా కాదు. కేవలం డైలాగులను అక్షరాలా గుర్తుపెట్టుకుని పలుకుతున్నాను. సెట్‌లో ఒక్కసారిగా డైలాగ్స్ మారిస్తే నాకు చాలా కష్టమవుతుంది. అలాంటి సమయంలో రాజమౌళి సర్ నాకు అండగా నిలుస్తారు. ప్రతి మాట అర్థం, భావం వివరించి అది ఏ టోన్‌లో చెప్పాలో ఆయన వివరంగా చెబుతారు. కొన్నిసార్లు డైలాగ్ అర్థం చేసుకోవడానికి పది నిమిషాలు సమయం తీసుకుని, నా స్టైల్‌లో చెప్పే ప్రయత్నం చేస్తాను. ఇది నాకు ఒక అదనపు పెర్ఫార్మెన్స్ లేయర్ లాంటిది' అని వివరించారు. తన తోటి నటుడు పృథ్వీరాజ్‌కు కూడా తెలుగు రాదని, కానీ తనకంటే ఆయనే కొంచెం బెటర్ అని ప్రియాంక సరదాగా వ్యాఖ్యానించారు.




# అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది. వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ ద్వారా అర్థమవుతోంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. అనే క్యాప్షన్ ద్వారా చిత్ర బృందం కథలో ఉన్న అంతర్గత భావాన్ని స్పష్టంగా చెప్పింది.





# దురంధర్ విజయంతో రెండో పార్ట్

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన 'ధురంధర్' సినిమా డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలై ఊహించని స్థాయిలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు మొదటి రోజునుంచే మంచి టాక్ వచ్చింది. ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ రికార్డులు బద్దలుగొట్టింది. ఈ సినిమా విజయంపై నిర్మాత జ్యోతి దేశ్‌పాండే తొలిసారి మనసు విప్పి మాట్లాడారు. ఫార్చ్యూన్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతి దేశ్‌పాండే తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇది కేవలం మేకర్స్ గెలుపు కాదని, ప్రేక్షకుల విజయమని స్పష్టం చేశారు. చాలా కాలం తర్వాత ప్రేక్షకుల ఊహాశక్తిని పూర్తిగా ఆకట్టుకున్న సినిమా ఇదేనని గర్వంగా తెలిపారు. ఈ సినిమాను ఒక్కసారి చూసిన ప్రేక్షకులు మళ్లీ మళ్లీ థియేటర్లకు వరుస కట్టారన్నారు. 60 రోజులకు పైగా థియేటర్లలో నిలబడటం అంటే అది సాధారణ విషయం కాదన్నారు. ఈ సినిమాను ఆమె లెజెండరీ మూవీ 'షోలే'తో పోల్చారు. షోలే తర్వాత ఇంత స్థాయిలో ప్రభావం చూపిన సినిమా గుర్తుకు రావడం లేదని తెలిపారు. ఇక 'ధురంధర్ 2' అంశంపై జ్యోతి దేశ్‌పాండే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సినిమా మార్చి 19న థియేటర్లలోకి రానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కాకపోతే రెండో భాగం అల్మారాలోనే ఉండిపోయేదని జ్యోతి దేశ్‌పాండే నిజాయితీగా చెప్పారు. కానీ మొదటి భాగం తప్పకుండా సక్సెస్ అవుతుందని నమ్మకంతోనే రెండో భాగంపై ముందే పని మొదలుపెట్టామని అన్నారు. ప్రేక్షకులు సినిమాను ఇంతగా ఆదరించడంతో తమ ఆనందానికి హద్దులేదని చెప్పారు. 'ధురంధర్ 2' మొదటి వర్షన్ కంటే అద్భుతంగా ఉంటుందని.. ఈసారి ఐదు భాషల్లో విడుదల చేయబోతున్నామని వెల్లడించారు. ధురంధర్ ప్రభావం గురించి మాట్లాడుతూ.. ఒక్క భాషలో వచ్చిన సినిమా ఇంత పెద్ద స్థాయిలో విజయం సాధించడం ఇదే మొదటిసారి అని జ్యోతి చెప్పారు. ఈ సినిమా సౌత్ సినిమాల రికార్డులను బద్దలు గొట్టిందని అన్నారు. హిందీ వెర్షన్‌కే దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన కలెక్షన్లు, ఇతర పెద్ద హిందీ సినిమాల కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు.

# మృణాల్ చుట్టూ పెళ్లి రూమర్లు



బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: